# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 21 జూన్, 2023.

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**పోలవరం నిర్వాసితుల మహాపాదయాత్ర**

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పోలవరం నిర్వాసితుల మహా పాదయాత్ర సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో నిన్న (20.6.2023) ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ప్రారంభించారు. వందలాది మంది గిరిజనులు ఈ యాత్రలో పాల్గొన్నారు. 20వ తేదీన పాదయాత్ర 16.50 కిలోమీటర్లు ముంపు గ్రామాలను పర్యటిస్తూ జరిగింది. నేటి ఉదయం కూనవరం మండలంలోకి ప్రవేశించింది. నేటి పాదయాత్ర సుమారు 20 కిలోమీటర్లు ఉంటుంది.

ఈ సందర్భంగా కూళ్ళపాడులో పత్రికా విలేఖరులతో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. పోలవరం నిర్మాణం కంటే ముందే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం పూర్తిగా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఇచ్చిన పునరావాస కాలనీలు కూడా మునుగుతున్నాయంటే ప్రభుత్వాలు వారిని ఎంత మోసం చేస్తున్నాయో అర్థమవుతుందని విమర్శించారు. రైతులకు, ఆదివాసీలకు న్యాయం జరిగేందుకు వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. జూలై 4 పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పోలవరం మండల అధ్యక్షులు అలూరి కోటయ్యగారు ఈ పాదయాత్రలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుగారిని కలిసి పోరాటానికి సంఘీభావం తెలియజేశారు.

J. Jayeram
(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి